ChimataMusic.com
Patha Patala Parnasala

# శివ శివ శంకర.. భక్తవశంకర

చిత్రం: భక్త కన్నప్ప (1976)

పాడినవారు: రామకృష్ణ

సంగీతం: ఆది నారాయణరావు - సత్యం

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

శివ శివ శంకర.. భక్తవశంకర..

శంభో హరహర.. నమో నమో

శివ శివ శంకర.. భక్తవశంకర..

శంభో హరహర.. నమో నమో

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

పున్నెము పాపము ఎరుగని నేను.. పూజలు సేవలు తెలియని నేను

పున్నెము పాపము ఎరుగని నేను.. పూజలు సేవలు తెలియని నేను

ఏ పూలు తేవాలి నీ పూజకు

ఏ పూలు తేవాలి నీ పూజకు..

ఏ లీల చేయాలి నీ సేవలు

శివ శివ శంకర.. భక్తవశంకర..

శంభో హరహర.. నమో నమో

చరణం 2:

మా రేడు నీవని ఏరేరి తేనా.. మారేడు దళములు నీ పూజకు

మా రేడు నీవని ఏరేరి తేనా.. మారేడు దళములు నీ పూజకు

గంగమ్మ మెచ్చిన జంగమయ్యవని

గంగమ్మ మెచ్చిన జంగమయ్యవని..

గంగను తేనా నీ సేవకు

శివ శివ శంకర.. భక్తవశంకర..

శంభో హరహర.. నమో నమో

ChimataMusic.com
Patha Patala Parnasala